The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

102729

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపఁబడును

హైదరాబాదు, (దక్కన్)


సం|| చందా రూ ౬-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn.) THURSDAY 4-1-1934

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచో దాని వెలకు పరిమితి లేదు.

సంపుటము ౯ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం|| పుష్య బ|| ౩ గురువారము ౨-౪-౧౩౪౩ఫ { సంచిక ౯౬



నిజాం రాష్ట్రాంధ్ర దేశం పత్రికా ప్రపంచం.

—జంఘాలుడు

ఉపోద్ఘాతం

కాలం మారుతోంది. ప్రజలలో విజ్ఞానం క్రమేణ హెచ్చుతోంది. దాంతోపాటు స్వభావ సిద్ధంగా పత్రికాభి పఠనాభిలాష దినదినం హెచ్చు తుందనడంలో సందేహమేమి లేదు. ఈమాద్యను ప్రాంతాల్లోకూడా కాస్తోకూస్తో కలిగింది. ఇనప్పటికిన్నీ పోగా మిగిలింది "గోలకొండ" ఒక్కటేమనకిదిక్కైంది. దాన్నిగూడా సరిగా ఆదరింపున్నట్టులగుపడదు. పైగాదీన్ని దినపత్రికగా కూడా మారుస్తారని వదంతి వున్నది. ఇంతేకాక కొంతమంది యువకులు పత్రికలు తీస్తామని శంఖాలు పూరిస్తున్నట్టు తెలుస్తోంది. ఇట్లాంటప్పుడు నాకున్న స్వల్పానుభవంవల్లన్నూ, విమర్శనవల్లన్నూ కలిగిన భావాలు మీకందరికీ యేమన్నా ఉపకరిస్తాయాయనినాఊహా. ఇదిస్వల్పంగా తేలిపోయేదికాక చాలా క్లిష్టమైన సమస్య. కాబట్టి ఎంత నాతి దీర్ఘంగా రాయాలనుకున్నా కొద్దిగా పెద్ద వ్యాసంకాక తప్పదు. కాబట్టి పాఠకులు క్షమించాలి. ఈనావాక్యాలే. వేదవాక్యాలని నేంజెప్పడంలేదు. వీట్లల్లో చాలా లోపాలుండవొచ్చు వాటిని విమర్శించ దలచినవారు శాంత హృదయంతో నిష్పక్షపాతంగా విమర్శించాలని మరి వృథాగా ద్వంద్వ యుద్ధాలకు తయారు కాకూడదని ప్రార్థన. ఈవ్యాసం ఎహూళా నాల్గు భాగాలుగా ఉంటుంది, ౧. మన ప్రాంతాల్లో తెలుగు పత్రికలవుండే యిబ్బందులు — ౨ — పత్రికాధిపతుల బాధ్యతలు — ౩ — మనప్రాంతపు తెలుగు ౪ — పత్రికల సంగ్రహచరిత్ర అవిజయప్రదంగాక పోవడానికి కారణాలు ౪ భావికర్తవ్యం

౧

నిజాంరాష్ట్రం — తెలుగు పత్రికవుండే ఇబ్బందులు అసలు బాగాపరికించినట్లైతే మొత్తం భారతదేశములోనే "జర్నలిజం" అభివృద్ధిలోప్రవ్వట్టుతోచదు. ఏకటి, అరపత్రికోతప్ప నష్టం లేకుండా సాగేపత్రికలాట్టే ఇంగ్లీషులోకూడా మన దేశంలోలేవు. దీనికారణం ముఖ్యంగా విద్యాలోపమే. ఇంగ్లీషుపత్రికలకిన్నీ; మిగిలినపత్రికలకిన్నీ చాలవ్యత్యాసమువుంది. ఇంగ్లీషు అంతర్జాతీయభాషగా మారింది ప్రపంచంయొక్క వార్తలన్నీ ఇంగ్లీషులోనేవుంటాయి. ఇంతేకాకుండా వార్తానివేదకసంఘాలన్నీ తమవార్తలన్నీ ఇంగ్లీషులోనే పంపుతాయి. సంపాదకత్వశక్తి కూడా ఇంగ్లీషులోనే అభివృద్ధిలోవుంది. దీనివల్ల ఇంగ్లీషుపత్రికలకివుండే సులభంయేమిటంటే, వాటికి భాషాంతరీకరణ అట్టే అవసరంవుండదు. వాటి ప్రతినిధులు ఏపెద్దవాళ్లనుంచైనా వాఙ్మూలాలు తీసికుంటే ఇంగ్లీషులోనే తీసికుంటారు దానివల్ల అతని స్వంతవాఙ్మూలమే అందులో వుంటుంది. ఉపన్యాసాలు మొదలైనవి సాధారణంగా ఇంగ్లీషులోనే అవుతుంటాయి అప్పుడు సంపాదకులు వాటిని రాసుకుని లిపిలోనికి అనువదించి ప్రకటిస్తారు. వీటన్నిట్లో భాషాంతరీకరణ అవసరం లేకపోవడంవల్ల వెంటనే కంపోజుచెయ్యడానికి వీలుంటుంది. ఇంతేగాకుండా ఎప్పటివార్తలు అప్పుడు అందియ్యడానికి వీలుంటుంది. ఉపన్యాసకులు చెప్పినమాటలే అందులో వుంటాయి. ఒకపత్రికలోంచి రెండవపత్రికకేమన్నా విషయంతీసుకుంటే అంతపరిక్కట్టిరిచ్చి కంపోజుకుదాన్ని కంపోజుచేసుకుంటారు. ఇంతేకాకుండా, అన్నిటికంటె గొప్పదింకో విషయమేటంటే పత్రికలు చదివేవాళ్లధారాళంగానే ఇంగ్లీషు తెలిసినవాళ్లు గానేవుంటారు ఇంగ్లీషుఅంతర్జాతీయభాషగనుక దేశభాషాశబ్దాల్లేకుండా అంతాచదువుతారు టైపురైటరు వుండటంవల్లనున్నూ ప్రత్యుత్తరాలకి సులభంగా అవకాశంవుంటుంది ఇంతేకాదు ఇంకాముద్రణా సౌకర్యాలు వగైరాలు చాలావుంటాయి దేశభాషాపత్రికలకి అన్నిటికిన్నీ పెద్దచిక్కు భాషాంతరీకరణం దానికోసం ఒకసిబ్బంది వ్యయప్రయాసలు ప్రతిదాన్నీ అనువదించుకోవాలికిందే ఇట్లాకావడంలో బోలెడంత కాలహరణం ఇకపాఠకులలో అంటే ఇంగ్లీషొచ్చిన విద్యాధికులంతా ఇతరదేశభాషాపత్రికల్ని కన్నెత్తయినా చూడరు సాధారణంగా పత్రికల్ని చదివేరకమంతా ఇంగ్లీషొచ్చిందిగానే వుంటుంది ఇక ఇంగ్లీషురానివాళ్లలో నూటికి 90 మంది విద్యాగంధంలేనివారే ఇవిసామాన్యంగా అన్నిదేశభాషా పత్రికలకు సంబంధించిన విషయాలు

జాతీయోద్యమము మూలంగా అన్నిదేశాల్లోనూ దేశభాషాభిమానాలు ప్రబలినాయి దాని మూలంగా దేశభాషాపత్రికలకు కొద్దిగాలాభం కలిగింది విద్యాధికులంతా తమపత్రికలకు లాభం కలిగించాలనే వుద్దేశంతో పత్రికల్ని తెప్పించికునడం మొదలెట్టారు. దాంతోపత్రికాధిపతులకు ఒకవిధమైన ధైర్యమొచ్చింది

ఆంధ్రుడు తాచుపాములాంటి వడిగలవాడు జ్ఞానాన్ని ఎరికి పేపకమీద యెక్క ఉపన్యాసం కొట్టమంటే 3 గంటలు గుక్కత్రిప్పకుండా కొడ్తాడు రంధ్రాన్వేషణచేయుమంటే వేంపోట కూడాచూపెడ్తాడు ఆచరణ విషయంవచ్చేవరకు మాత్రం పెరటదారి అతనికి తనఇంటిదేర బాగుండదు పెరటిచెట్టు మందుపారదు ఇతరులయింటలో వున్నొంతచెట్టయినా అతనికి కల్పవృక్షం అతడెప్పుడూ తనదేశభాష పత్రికల్లోరంధ్రాన్వేషణంచెయ్యడమే గాని వాటినెన్నడూ ఆదరించినవాడుకాదు నినిమదాహరణంగా చూడండి మన బొషహిందూ దేశపుభాషల్లో మూడవది మహారాష్ట్రం కన్నడం, మాట్లాడేవారు మనభాష మాట్లాడేవారికన్న చాలతక్కువ అయినా వారి గ్రంథప్రచురణం వారి పత్రికలు వగైరాలు చూస్తేమనకివారికీ భూమ్యాకాశ భేదంవుంటుంది మనభాషలో ఒకదెనిపత్రిక వేస్తేమీద లెక్కపెట్టతగిన వారపత్రికలున్నూ, మాసపత్రికలునూ సుమారు ౪౫ సంవత్సరాలనుంచివున్న కృష్ణాపత్రికగాని, ౨౫ సంవత్సరాలనుంచివున్న ఆంధ్రపత్రికగాని ౫ వేలకన్న ఎక్కువమంది చందాదారులులేదంటే అప్రతిష్ఠఆంధ్రులకి ఆంధ్రపత్రికకు అమృతాంజనం లేదంటే నిర్వహణం ఎంతకష్టంగావుండేదో? ఇవిసామాన్యంగా అన్నిఆంధ్రపత్రికలకూవుండే యిబ్బందులే

ఇకమన రాష్ట్రంలో అక్షరాస్యులేచాలా తక్కువ ఉన్నవాళ్లల్లోకూడా పత్రికాపఠనాభిలాష కలవాళ్లు ౧౦,౦౦౦ కు ఒక్కడేమున్నాడో, మనదగ్గర జాతీయోద్యమంవంటి ప్రజల్నిమేలుకొలుపేవుద్యమంయేమీలేదు ఇంగ్లీషొచ్చిన వాళ్లంతా యింగ్లీషుపత్రికల్లే చదువుతారు పల్లెటూరివాళ్లు పత్రికల అక్కరలేదంటారు ఇకపత్రి కావలిసింది మధ్యతరగతివారికి ఎవరైనావుంటే

తెలుగుపత్రికకు మనరాష్ట్రంలో తెలంగానా మాత్రమే ప్రచారంలోవుంటుంది అందులోకూడా నిజామాబాదు, మహబూబునగరు జిల్లాలవారంతా తెలుగుమాట్లాడరు ఆత్రావ్వజిల్లాలోకూడా చాలామంది తెలుగుమాట్లాడని వారున్నారు వారికితెల్గు పత్రికపనికిరాదు ఇక మిగిలినవార్లో ఎక్కువపత్రికచదివేది (జిరిదాలకొరకు) రెడ్డినియోగిబ్రాహ్మణులు, తదితరపైరవికారువీల్లో 75% మందికి ఉద్యోగమదవ్వూ వీరుఉద్యోగపత్రిక లేమాతుడు మిగిలినవాళ్లైనపల్లెకూ పత్రిక కక్కరేదు మనదగ్గరిక షావుకార్లకు బజారుధరలు (Maket Rates) అవసరమేలేదు

ఉద్యోగపత్రికలకు ఒకడో యిద్దరో ప్రాయప కాండ్లు (శాసీననీనులు) అంతేచాలు ఎక్కువ ప్రూఫురీడింగు పనుండదు కాబట్టిపెట్టుబడితెలుగు పత్రికలకంత అవసరంవుండదు ఇందులో వ్రాయబడ్డవిషయాలు ప్రభుత్వమువారికి తొందరగ దృష్టిలోపడ్తాయి

తెలుగుపత్రికకు కంపోజిటర్లుకావాలె. మప్రాంతాల్లోనుంచి కంపోజిటర్లుచాలా తక్కువ కాబట్టి ప్రూఫురీడింగుచాలా అవసరం కొన్నిసార్లుచాలా తప్పులునిల్చిపోవడంకూడావున్నది ఇంతసిబ్బందిఅవసరం ఈకారణాలవల్ల తెలుగుపత్రికలకు పెట్టుబడిఎక్కువ అవసరం ఈ కారణాలవల్ల తెలుగు పత్రికలు ఉద్యోగపత్రికల్లాతులతూగలేవు వేస్తేకాకుండా ఇంకాచాలావున్నాయి తెలుగు పత్రికకు యిబ్బందులు మనరాష్ట్రంలో అవన్నీ రాస్తేపెద్దగ్రంథమవుతుంది

పల్లెటూరి ప్రజలనివేదనము

కనకమ్మ వెంకటిరెడ్ల శృంగారరసము

(స్వంత విలేఖరి)

గోలకొండ జిల్లా [illegible] తాలూకా [illegible] —

[illegible] తేదీ రాత్రి ౮ గంటల [illegible] వెళ్ళిపోయిన [illegible] కనకమ్మ అను కాపు యువతి [illegible] పది దినములనుండి ఎవ్వరికి తెలియకుండ ఇంటి [illegible] వెళ్ళగా [illegible] తెలుపగా, శ్రీయుత వెంకటరెడ్డి [illegible] వారి అసిస్టెంటుగు [illegible] రెడ్డిగారు మరికొందరు చేతుకొండ [illegible] ముగ్గురి [illegible] పట్టుకొని, తెలిసినవాడనే శ్రీ [illegible] పర్యంతము గుంపులు గుంపులుగూడి, తమపను [illegible] వచ్చి చూచుచుండినను [illegible] ఆశ్చర్యపడక నిశ్శబ్దముగ నిలువబడి యుండిరనియు, సదరు [illegible] స్వాతంత్ర్యముగ బాలయ్యగూడ [illegible] చూచి [illegible] యుండెననియు పంచాయతు [illegible] విచారణ [illegible] ఇన్స్పెక్టరుగారు [illegible] తీసికొనిపోయిరనియు తెలియుచున్నది [illegible] విచారణ జరుగగలదో తెలియదు.

(పోయిన ఆక్టోబరు ౨౮ వ తేదియందు [illegible] ౧౨౩౮ వ తేదినాడు రాత్రి ౮ గంటలకు [illegible] కొండపాక గ్రామమునందు [illegible] [illegible], [illegible] పంచాయతు [illegible] వెంకటరెడ్డి [illegible] పారిపోయినారు. [illegible] కనకమ్మ [illegible] తెలుపగా [illegible] కనబడలేదు. గ్రామము పోలీసులకు తెలుపబడి యుండెను.

ఈయువతిని ఎత్తుకొని పోవుటకై వెంకటరెడ్డి [illegible] సంగతియు మరియు [illegible] కనకమ్మకు [illegible] మాసములనుండి [illegible] యుండెననియు [illegible] కులవాడుకొనుచున్నారు.)

(మరికొన్ని కొండపాక వార్తలు)
సర్కారి రకమువసూలు

ఈ గ్రామములో [illegible] ౧౫ దినములనుండి [illegible] మరియు [illegible] వసూలు చేయుచున్నదనియు, [illegible] సంబంధించిన [illegible] పూర్తి [illegible]. [illegible] శ్రీయుత [illegible] పట్వారిగారును, [illegible] [illegible] విచారించుచున్నారనియు తెలుపబడుచున్నది.

రైతుల సంతోషమునకు మేరలేదు

ఈ ౧౦-౧౨ దినములనుండి [illegible] [illegible] ధాన్యములు [illegible] ఇచ్చటి [illegible] కొండరు [illegible] కావలయునని [illegible] [illegible] సంతోషించుచున్నారు.

పెంచ్ మాస్టరుగారి [illegible]

ఇచ్చటి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల [illegible] [illegible] [illegible]

జాగీరులలో మాఫీలు

[illegible] జాగీరులో [illegible] వేసినందున [illegible] పంటలు [illegible] చాలా నష్టము [illegible] రైతులు [illegible] చేయుటకు [illegible] లేదు.

[illegible] నవాబ్ [illegible] జాగీరులో [illegible] కారణమున [illegible] మిక్కిలి [illegible] రకమును [illegible] తీర్మానించినారు. [illegible] మంజూరు [illegible] చేయించినారు.

(రయ్యతు)

చౌర్యము కనిపెట్టినందుకు
బహుమతి

వరంగల్లు జిల్లా [illegible] తాలూకాలోచేరిన వెంకటాపురం గ్రామములో [illegible] సర్కారి [illegible] విలువగలవస్తువులు [illegible] అందర్ల గ్రామ [illegible] దొంగతనముగా కొట్టుకొనిపోవుట కనిపెట్టి స[illegible] ప్రయత్నించుకొని [illegible] వారల యొద్ద [illegible] రూపాయల [illegible] లేటపడెను [illegible] సర్కారువారికి [illegible] ౧౦౦ రూపాయల [illegible] ఒసంగిరి.

(రయ్యతు)

చలిచే ఒకజిల్లాలో ౭౫౧ గొర్లనష్టము

మహబూబునగరు జిల్లాలోచేరిన [illegible] గ్రామము [illegible] చలిచే [illegible] గొర్లు [illegible] మరణించినవి. [illegible] గ్రామము [illegible] అవికావు.

[illegible] ౧౫౦, [illegible] ౬౫౦, [illegible] పల్లెలో ౫౦ [illegible] ౭౦౦, [illegible] పురములో ౪౫, [illegible] ౫౦, మొత్తం ౭౫౧.

మత్తురీ నీటిలో మునిగి మాయమగుట

[illegible] తెలియుచున్నదిగదా —

[illegible] ఒకతోట్టి పడవలో కొంత [illegible] గోదావరినదిలో [illegible] అందులో కొందరు [illegible] [illegible] [illegible] [illegible] కాని [illegible] ఇంతవరకు కనబడలేదు.

టప్పాకాలము మారుటచే కష్టము

[illegible] తెలియుచున్నదిగదా —

[illegible] టప్పాకు సంబంధించిన [illegible] [illegible] గంటలకు [illegible] [illegible] [illegible] [illegible] వ్యాపారము [illegible] [illegible] వ్యాపారస్తులకు [illegible] కలుగుచున్నది [illegible] [illegible] బాగుండును.

తహశ్శీలులో దొంగతనము

[illegible] తహశ్శీలులో [illegible] అపహరించిన [illegible] [illegible] తెలియుచున్నది [illegible] పోలీసులకు [illegible] [illegible].

[illegible]

[illegible] బాధచే [illegible] గ్రామవాసులు [illegible] దొంగల బాధ అపరిమితముగా ఉన్నది. గ్రామవాసు [illegible] వలసివచ్చు.

స్కౌటు శిక్షణ శిబిరము

యెల్లందూరు

౧౯౩౮ జనవరి ౭ వ తేది మొదలుకొని ౧౮ వ తేదివ [illegible] సింగరేణి కాలియరీసునద్ద స్కౌటు శిక్షణ శిబిర [illegible] యుండును. సింగరేణి కాలియరీసు కంపెని యొక్క జనరల్ మేనేజరగు ఆర్ డబ్ల్యు ఆండ్రూసు గారు [illegible] [illegible] చాలా స్కౌటు సేవలను [illegible] ఈ శిబిరమును ఏర్పరచుచున్నారు. ఇంగ్లీషుభాష ద్వారా శిక్షణ [illegible] శిబిరము ఒక అర్హతగల [illegible] సహాయ కమిషనరు [illegible] [illegible] [illegible] వారికి [illegible] ఉన్నవి వారు సింగరేణి కాలియరీసు జనరల్ మేనేజరుగారి ద్వారా సింగరేణి కాలియరీస్ [illegible] "[illegible] క్యాంపు" యొక్క, క్యాంపు చీఫ్" న దర [illegible] పంపుకొనవలెను. శిబిరపు [illegible] భోజనపు ఖర్చు [illegible] వారే భరించవలెను.

సహాయ [illegible] కమిషనరగు వి యస్ [illegible] ౧౯౩౩ అక్టోబరు ౨౮ వ ౨౯ వ తేదీలలో [illegible] కాలియరీసుకు [illegible] వచ్చియుండి [illegible] అను స్కౌటుసేనను, [illegible] గ్రూపు, [illegible] యుంట్ [illegible] (గ్రూపు", [illegible] మిడిల్ స్కూల్ [illegible] గ్రూపు [illegible] ౨౯ వ తేదినాడు సర్కారి మిడిల్ స్కూలులో జరిగిన [illegible] సభకు [illegible] [illegible] వి యం [illegible] గారు అధ్యక్షులుగను, [illegible] యస్ పి వి [illegible] గారు కార్యదర్శిగను, [illegible] సహాయ కార్యదర్శిగను [illegible] స్కౌటు [illegible] ఏర్పరుప బడెను.

—బులెటిన్

జనగామలో టెక్నికల్
ఇన్స్టిట్యూటు

[illegible] ౨౬ వ తేది జనగామలో అమెరికా [illegible] యొక్క కార్యదర్శియగు [illegible] [illegible] నిజాం ప్రభుత్వము యొక్క [illegible] [illegible] చేరిన జహీర్ అహమ్మద్, బి ఏ, ఎల్ ఎల్ బి [illegible] "[illegible] టెక్నికల్ ఇన్స్టిట్యూటు" ను [illegible] స్థాపించిరి. ఆసందర్భమున కొంత [illegible] జరిగెను.

దీనిని స్థాపించుటకై [illegible] [illegible] [illegible] [illegible] ౨,౦౦౦ డాలర్లు (అమెరికా దేశపు [illegible]) [illegible] ప్రధాన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఈ టెక్నికల్ ఇన్స్టిట్యూటు [illegible] ఈ ఇన్స్టిట్యూటులో [illegible] [illegible] మొదలగువాటి [illegible] [illegible] ఇంకను [illegible] ఈ ఇన్స్టిట్యూటు [illegible] నిర్ణయించినారు [illegible] [illegible] [illegible].

[illegible] యొక్క స్థాపనోత్సవ ప్రారంభమున [illegible] ప్రార్థన జరుపబడెను. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఇన్స్టిట్యూటు [illegible] ప్రారంభించబడి [illegible] [illegible] [illegible] [illegible] త్వరగా పరిష్కారము [illegible] నిజాం ప్రభుత్వాధికారులకు వందనములు తెలిపిరి.

అధ్యక్షుల జహీర్ అహమదుగారు సదరు ఇన్స్టిట్యూటులో జాతి, మత, వర్ణాదిభేదభావములు ద్వేషములను [illegible] [illegible] ఆశించిరి. —బులెటినునుండి

జిల్లాలలో హత్యలు, హత్యలు

జిల్లా పోలీసు వార్తలు

గుల్బర్గా జిల్లాలో మహాగాము పోలీసు ఠాణాకు చేరిన అల్మంగిల గ్రామమందు చిన్న బాసప్ప తనబండిని అశ్రద్ధగా తోలుటచేత బండి మేకపాలుపైనుపై బోయెను మేకపాలు ఆ దెబ్బతోనే మరణించెను ఈ విషయమున పోలీసులు మొకద్దమా చేయుటకు పరిశోధన చేయుచున్నారు

పర్భణి జిల్లాలో లోహాగాము గ్రాము సీమలో ఒక చెట్టు మండి (కొమ్మనుండి) ఒక చీరెయు అచ్చటచ్చట పడజల్లబడి కొన్ని మనుష్యుని ఎముకలును కనబడెను పోలీసులు విచారించుచున్నారు

పర్భణిజిల్లాలో వాసంప పోలీసు ఠాణాకు చేరిన భోరూరు గ్రామములో ౪౦౦౦ తులముల వెండియు ౨౨ తులముల బంగారమున్ను దొంగిలింప బడెను పోలీసులు విచారించుచున్నారు

నాందేడుజిల్లాలో కొసులాపు పోలీసు ఠాణాకు చేరిన చొండి గ్రామములో గణపతి అనువతని శవము పొలములో కనబడెను శవము మెడపై గొడ్డలిగాట్లు దృశ్యములై యుండెను విచారణ జరుగుచున్నది

నాందేడు జిల్లాలలో సోనఖేర్ పోలీసు ఠాణాకు చేరిన దగర్వాం గ్రామములో శాంతిబాయి అనుమాయాబాయినిచంపి ౫౦ రూపాయల విలువగల సొమ్ములను సంగ్రహించెను సొమ్ములును శవమున్ను నేరస్థురాలి యింట దొరకెను

మహబూబునగర జిల్లాలో యస్ ఎచ్ మొగల్గిద్ద క్రిందమండు యొక జాగీరుకు సంబంధించిన బూర్గుల గ్రామమందు జైనల్ ఆబెదిను అనునతడు సయ్యదహమ్మదును తుపాకితో కాల్చిచంపెను విచారణ జరుగుచున్నది

మెదకుజిల్లాలో రామాయంపేట పోలీసు ఠాణాకు చేరిన గుల్లపల్లి గ్రామసీమలో మహమ్మదు అనువతడు ఖాసిం షరీఫును కత్తితో గాయపరిచిన విషయమున పోలీసు పరిశోధన జరుగుచున్నది

గుల్బర్గా జిల్లాలో చాడ్చోలు పోలీసు ఠాణాకు చెందిన సోనూరు గ్రామములో హైదరాలి తనభార్యను చంపెను ఆతడు విచారణలో నున్నాడు

—ముఖబిరు

శ్రీ మార్కండేయ ఆశ్రమము

సిద్దిపేట

శ్రీమార్కండేయ ఆశ్రమము, సుప్రసిద్ధ పద్మశాలి ప్రముఖులును సిద్దిపేట గ్రామ వాస్తవ్యులునగు శ్రీయుతులు వెంకటేశ్వరం రంగయ్య, వడ్డేపల్లి విశ్వనాథము గార్లచే శ్రీముఖ నామ సంవత్సర మార్గశిర శుక్ల 3 వ దినమున స్థాపించబడినది. ఆ ఆశ్రమముయొక్క ముఖ్యోద్దేశములు ఏమనగా స్వసంఘములో యుండు దురాచారములను అనగా అతిబాల్య వివాహము జంతుహింస మద్యపానములను పూర్తిగా మాన్పింపజేయుటయు, మరియు స్వసంఘోన్నతికై అత్యవసరములగు పద్ధతులను స్వసంఘములో వ్యాపింప జేయుటయు, అఖిలభారత పద్మశాలీయ అఖిల మహాజనసభా హైదరాబాదులో యేకగ్రీవముగా గావింపబడిన తీర్మానములను అమలు పెట్టుటయు మొదలగు ముఖ్య విషయములై యున్నవి పై ఆశ్రమములో సుమారు వంద పద్మశాలి యువకులు సభ్యులుగా చేరిరనియు మరియు ఆశ్రమము యొక్క నియమములను జవదాటకుండునటుల వాగ్దానము గావించిరనియు వినుట మిక్కిలి సంతోషకరము. శ్రీరంగయ్య, విశ్వనాథముగార్లు, చేయుచున్న కృషి మిక్కిలి ప్రశంసనీయము, శ్రీవారికి సర్వేశ్వరుడు సర్వకాల ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధి గావించుగాక యని ప్రార్థించుచున్నాను

౩౧-౧౨-౧౯౩౩ కొండా నరసింహ్మదాసు

సవర్ణావర్ణులకు సహపాఠము

కొడుమూరు

[స్వకీయ విలేఖరి]

కొడుమూరు ౨౫-౩-౪౩.—

కొలది మాసముల క్రిందట యిచటి గ్రామస్థులు ఒకపాఠశాల స్థాపించి తమపిల్లలకు విద్య నేర్పించుకొనుచుండిరి. ఈ పాఠశాల [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రయత్నములు.

భక్తానంద నిలయము

[స్వకీయ విలేఖరి]

యల్లారెడ్డిగూడ ౨౫-౩-౪౩ మ—

అమీరుపేట సమీపమునయున్న పల్లెయగు యల్లారెడ్డిగూడెమున, భక్తానందయనుపేర ఒకనిలయము నేర్పరచి అందు గురువారము భగవత్ కీర్తన జరుపుచున్నారు:—ఇచ్చట విద్యార్థుల విద్యాభివృద్ధికై కొందరు మహనుభావులు తమతమ ధార, మాస, పత్రికలు పంపించుచు దేశాభిమానము విద్యాభిమానము కాపాడుచున్నారలు

పశువుల మేతకు పురుగుల బాధ

(స్వకీయ విలేఖరి)

హరికథా కాలక్షేపము

౨౮ బహమన్ బుధవారము రాత్రి ౯ గంటలకు శ్రీ ఆంధ్రజాతీయ భజనసమాజ మందిరమున శ్రీమాన్ బ్రహ్మశ్రీ వెంకటరంగాచార్యులుగారు వకీలు ద్రౌపతి మానసంరక్షణ హరికథారూపముగా నవీనపద్ధతులు సంగీత ధోరణివలన సభ్యులను ఆనందపరవశ్యులుగా చేసియుండిరి. వీరి వాగ్దాటి సంఘ సంస్కారణకైపున నరలుయుండును రాత్రి ౧౨ గంటలకు ముగించిరి మందిరముహాలంతయు సభ్యులచే నిండియుండెను

చొప్పకట్టలకు పురుగుతగులుట

నల్లగొండజిల్లా ప్రాంత ప్రతిగ్రామమున పశువుల మేతకై సృష్టింపబడిన చొప్పకట్టలకు క్రొత్త పురుగు తగిలి తిని వేయుచున్నవి ఒకకట్టయందు సుమారు పావుశేరు అరశేరు పురుగులుగలవు ప్రతిగ్రామ చొప్పకట్టలు అన్ని దగ్ధమాచున్నవి. ముందు పశువులకు మేత కష్టముగలదు ఈ ఆర్థిక దుస్థితిలో కష్టముల పాలగుచున్నారు

మాంసమీమాంస

(ఒకయాజ్ఞికుడు)

ఒకరిద్దరు మహాశయులు గత గురువారము గోలకొండ పత్రికలో చాలవిపులముగా చిత్రించిరి. వ్రాయుటయందు కొన్ని విషయములయందు అభ్యంతరము కలదు. భూతదయ యనగా పరస్పర భేదము లేకుండుటయని భావము. మాంసము తినరాదనుట శాస్త్రసమ్మతము కాదని కొందరు వ్రాసిరి. మహాభారత రామాయణాది గ్రంథములందు మాంసభక్షణము ఆచారముగా నుండెనని చెప్పుచున్నారు.

భూతదయ మాంసము తినుట వేదవిహితాచారము. వేదవిహితమగు హింస హింస కాదని శాస్త్రము చెప్పుచున్నది. అట్టి వేదప్రమాణములను త్రోసివేయుట న్యాయము కాదు.

ప్రజానాం రక్షణం దానమిజ్యాధ్యయనమేవచ
విషయేష్వప్రసక్తిశ్చ క్షత్రియస్య సమాసతః॥
శౌర్యం తేజో ధృతిర్దాక్ష్యం యుద్ధేచాప్యపలాయనమ్
దానమీశ్వరభావశ్చ క్షాత్రం కర్మ స్వభావజమ్॥ (గీత)

అని గీతయందు క్షత్రియుల ధర్మములు చెప్పబడినవి. ప్రజలను రక్షించుట, దానము చేయుట, యజ్ఞములు చేయుట, విషయములయందు ఆసక్తి లేకుండుట, శౌర్యము కలిగియుండుట, యుద్ధమునందు పారిపోకుండుట మొదలగునవి క్షత్రియుల కర్తవ్యములు. ఇట్టి క్షత్రియులకు మాంసభక్షణము వేదవిహితాచారమై యున్నది.

రెండవది భూతదయ గలిగియుండవలెనన్న మానవుల జీవనమే యసంభవమని చాలకొందరు వివరించియున్నారు. ధాన్యములందును, కూరగాయలందును జీవములున్నవి. నీరు త్రాగినను అనేక జీవములు చచ్చుచున్నవి. జలములో సూక్ష్మజీవములున్నవని విజ్ఞానశాస్త్రము చెప్పుచున్నది.

ఇక రామాయణ మహాభారతములందలి మాంసభక్షణ విషయములు పరిశీలించిన వేదశాస్త్రనిరూపణములైన గాథలెన్నియో యున్నవి. బుద్ధిమంతులు వానిని గ్రహింపవలెను. శ్రీరామచంద్రుడు మాంసము భుజించెనని రామాయణము చెప్పుచున్నది.

ఇట్టి దేశకాలముల ననుసరించి కొంత యాచారాది భేదము కలుగవచ్చును కాని యది సర్వథా సర్వదా యుండదగినది కాదు. ఇంతటితో వృత్తికొరకై వాదోపవాదములు చేయుట వ్యర్థము.

మాంస మీమాంస

(ఆది ఆంజయ్య)

మాంసము తినవచ్చునా లేదా యనే చర్చను ఇదివరకు (స్నేహితులము) తీవ్రచర్చలను జేసితిమి.

ప్రపంచములో మన మెరుగు అన్ని జీవములకంటె ఉత్తమ జీవి మానవుడు. స్వాభావికముగా పశుప్రవృత్తి గలిగియున్నా, అపరిమితమైన బుద్ధివివేకము మానవుని విశేష గుణము. పశువులు ఆకలి బాధకొరకు హింస చేయును. మానవుడు తన బుద్ధి వివేకములతో ఆలోచించవలెను. మాంసభక్షణము ఆరోగ్యమునకు అవసరమా యను విషయములో వైద్యుల అభిప్రాయములు భిన్నముగా నున్నవి. భూతదయ మానవుని ఆచార్యమైన గుణము. ఇతర జీవములను హింసించి భుజించుట ధర్మము కాదు. భూతదయ యను గుణము లేకపోయిన మానవుడు పశువుకంటె హీనుడగును. భూతదయ వదలినపుడు మానవుడు దుష్టుడగును. అహింసాపరమోధర్మ యని మహాత్ములు చెప్పియున్నారు. భూతదయ అహింసాతత్త్వముల (సంపూర్ణముగా) పాటింపగలిగినచో మానవుడు ఉత్తమజీవి యగును. హింస లేకుండుట అసాధ్యమైనను అనివార్యమైన హింస తప్ప ఇతర హింస తగ్గించవలెను. అట్టి భూతదయ వదలడము మనుష్యుని వివేకహీనత యని చెప్పును. మహాభారత రామాయణముల కథలను ఇతిహాసములకన్న ఎక్కువగా నెంచరాదు.

మా విమాన టప్పా

బ్రహ్మశ్రీ వెదమూర్తులగు ... నారదమహర్షి దర్శనమిచ్చి ... గావించుకొను మనవి —

తమరు వెంటనే నాలుగు ప్రత్యక్షమగుటకు ... కృతిజనులు ... గోలకొండ పత్రికలో ప్రకటించినదానిని చూచి మొదట నాగులలో ... మాంసభక్షణ గొప్పవిషయమైనది వారి వాటు ఎవరివారి పాటలకు గూడ కారణమైనది.

ఈ చిత్రగుప్తుడు యమునిసభ యందుండగా యముడు అడిగిన ప్రశ్నకు చిత్రగుప్తుడు ... చెప్పినాడు. ఇహలోకమున ... కలదని చెప్పి ఎంతో సంతుష్టిని తెప్పించినాడు.

ఇచట జనులలో మా సాహారమును గూర్చిన వాదోపవాదములచే ఒకవిధమగు సంచలనము కలిగియున్నది. ఆది ఎన్నటికిని ప్రస్తుతము ఇదియొక సాధకమైన మార్గము. ... మాంసాహార విషయమున ఏమరుపరు ... కొన్ని ... వాదించుచున్నారు. ... సిద్ధాంతమున గోలకొండపత్రికలో ప్రకటింపవలెనని నాకు తెలియవచ్చినది.

ఇట్లు విధేయుడు.

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం॥ పుష్య బ॥ ౩
గురువారము

"ఒక దేశభాషలో" విద్య

డాక్టరు రవీంద్రనాథ ఠాకూరుగారు ఉస్మానియా విశ్వవిద్యాలయమువారి ప్రార్థనపై హైదరాబాదు పబ్లిక్ గార్డన్ టౌను హాలులో ఉపన్యాస మిచ్చినపుడు 'ఇండియాలో ఒక దేశభాషలో (వర్నాక్యులరు అని డాక్టరుగారు వాడినమాట) విద్యనేర్పు సంస్థ ఈ విశ్వవిద్యాలయము ఒకటియే' యని ప్రశంసించిరి. అంతేగాక మరలా కలకత్తాలో వారిని పత్రికా విలేఖకుడొకడు దర్శించి వారిదక్షిణదేశ సంచారమునుగూర్చి ప్రశ్నింపగా ప్రసంగవశమున డాక్టరుగారు హైదరాబాదు సంచారమును వర్ణించుచు మరియొకసారి 'ఒక దేశభాష (వర్నాక్యులరు)' లో విద్యనేర్పు ఉస్మానియా విశ్వవిద్యాలయమును దాని భవననిర్మాణ మండలి కళావైదగ్ధ్యమును మెచ్చుకొనిరి. జీవితమునందు సత్యమును దర్శించుటకై సతతము యత్నించుచుండవలసినదని బోధించు ఈ కవిపుంగవుడు చెప్పినది చెప్పినంతవరకు సత్యమే. అయినను పామరప్రజలు దానిని గ్రహించుటలో నత్యవిపరీత భావములు వ్యాపించుటకు అవకాశము గలదు. గనుక వాటివిషయములను కొంచెపడ కుండ విమర్శ చేయవలసియున్నది.

కవిపుంగవుని 'ఒక వర్నాక్యులరు' అను మాటను అనువదించుకొనుటలోనే పొరపాటు గల్గినది. అందులో ఒక ఉనయది చాల ముఖ్యమని మా అభిప్రాయము. అది లేకున్నను, ఇప్పుడున్నను చదువువారు దానిని విశేషముగా గమనింపకుండినను డాక్టరుగారు చెప్పినది సత్యదూరమగునుగదా. ఇండియాను దేశమందుము. ఇండియాయంతయు గ్రహించినచో ఈ దేశమందు ఎన్నియో భాషలను మాట్లాడువారు గలరు. వారి భాషలన్నియు ఇండియాదేశమునకు 'వర్నాక్యులరు'లే (స్వభాషలే). అందులో ఉర్దూయొకటి. ఉస్మానియా విశ్వవిద్యాలయము ఉర్దూలో విద్యనేర్పుచున్నది; కావున ఒక దేశభాషలో విద్యనేర్పుచున్నదనుట సరి. 'ఒక' ను తీసివేయుటచే ఇండియాయంతయు ఉర్దూయొకటే దేశభాషయను అభిప్రాయము కలుగవచ్చును. ఒకవేళ 'వర్నాక్యులర్' అను మాటకు మాతృభాషయని యర్థము చెప్పినయెడల ఇంకను అనర్థము గలుగును. ఉర్దూ ఒకటే మాతృభాషయనియు అందులోనే విద్యనేర్పు సంస్థ ఉస్మానియా విశ్వవిద్యాలయము కనుక ఉర్దూయే మాతృభాష అని మూర్ఖులు అభిప్రాయపడవచ్చును. 'ఒక' యను మాట యుండుటచే ఉర్దూ మనరాష్ట్రమందున్న దేశభాషలలోనొకటి యని గ్రహింపవలెను.

నిజము ... మనరాష్ట్రములో ... ౧౪౫౦౦౦౦౦ జనసంఖ్యలో ... మంది తెలుగు మాతృభాషగా గలవారు గలరు. తర్వాత ముఖ్యమైన మాతృభాష కన్నడము. అది మాతృభాషగా గలవారు ౧౫౫౦౦౦౦ మంది. మరాఠి ... ఉర్దూ మాతృభాషగా గలవారిని చేర్చవలసియున్నది. దీనిని బట్టిచూచిన ఉర్దూ మన రాష్ట్రములో కంటెకని ఒకటే మాతృభాషకాక పోవుటయేగాక, మొత్తము మంది ... మాతృభాషయై యున్నట్లు తేటపడగలదు.

డాక్టరు ఠాకూరుగారు చెప్పినమాటవలన మనము విశేషముగా సంతోషింపవలసినదేదియు లేదు. ఏలనగా మన రాష్ట్రీయులకు అధిక సంఖ్యాకులకు ఎవరికి వారి మాతృభాషలో విద్యగఱపుటకు ఏర్పాటులేదు. బ్రిటిషు ఇండియాలో రాజభాషయగు ఇంగ్లీషులో నటలె ఈ రాష్ట్రమునందున రాజభాషలో విద్య నేర్పబడుచున్నది. ఉర్దూ మనకు రాజభాష యగునుగాని మనలో అధికులకు మాతృభాష కాదు.

జాగీర్దార్ల సంఘముయొక్క అనుగ్రహము

శిస్తు తగ్గింపవలసిన అవసరమును గుర్తించుట

జాగీర్దార్ల సంఘ కార్యదర్శియగు నవాబు బహద్దుర్ యార్ జంగు బహద్దుర గారు యిట్లు తెల్పుచున్నారు —

జాగీర్దార్ల సంఘముచే ౨౭ బహమన్ సన్ ౧౩౪౦ ఫ॥ నాడు ఈ దిగువప్రకారం తీర్మానము చేయబడినది. "కాలము యొక్క మార్పులు, వస్తువులధరల తగ్గింపు, పంటల నష్టము ననుసరించి, బీదరైతుల మొఱ లాలకించి జాగీరు యిలాకాలలోకూడా సిస్తు తగ్గింప అవసరమున్నది" కావున మొత్తం జాగీర్దార్లు తప్పక తమతమ యిలాకాలలో రైతుల బీదతనము ననుసరించి సిస్తులలో మాఫీజర్పించగలరని నమ్ముచున్నాను.

గోలకొండపత్రికా!

కె. మదనమోహనరావు (గుమ్మడం)

మ. భరియించెన్ తనగర్భమందు నిఖిలం
బావ్యాపహాకేసరం
బరయన్ కోస్తుల తీవ్రపట్టికల
నామాదేశ విఖ్యాతముల్
గరపెన్ జూడగ నార్యసంతతికి
లోకాతీతమౌ జ్ఞానమున్
తరమే నిన్నుగతింప నార్యులకు నీ
దాతృత్వ ప్రేమంబులన్.

చ. కమలజురాణి సత్కృపను
గాతుక మొప్పగ విద్యనేర్చి నీ
విమలయశస్సువంబునుగ
వీక్షణు తెంపరౌ బద్యగద్యముల్
సమరస మొప్పవ్రాయగల
సాటియొకింతయు లేనికీర్తులన్
మును సమాచారు మూర్తులు
శోభిలజేయుచు నొప్పుచున్నదిన్
దమితను పద్మహస్తముల
దాల్చి పఠించుచు సాంద్రమానవుల్.

హైదరలీ శ్యామాంకిత
హాదక్కను హైద్రబాదు మాతౌగ్ర్యహస్త
మొదలు తుదిలేని సంతన
మొదవగ గోల్కొండనామ మొందితిగాదే
దేవకి దేవినందనుని
దివ్యసుఖంబుల బూజసేయనే
గావగ నినుపత్రికను
కావ్యము లొసుఖ సంపదాయువుల్
దీవనలున్నమహాసుకవి
ధీసులమన్ననలు న్నితాంతసౌ
ఖ్యావహ జీవనంబు చిర
ఖ్యాతియు భాగ్యము శ్రీలొసంగియున్

మరల నిజమేనట!

సర్కారువారు సహీఫా పత్రికను చదివారు వార్తను నిరాకరించును ప్రభుత్వ వార్తాలయమువారు పత్రికకు తెలియజేసియుండిరి కదా? ఆసందర్భమున మొదట ఆసలువార్తను పంపియుండిన 'బులెటిను' విలేఖరి అది నిజమేననియు హోంసెక్రటరి ఆఫీసునుండి అప్పటికి చందాకేయు. ౨౦౦ లు మంజూరియైనది ఆయినదనియు హైద్రాబాదు బులెటిను పత్రిక తెలుపుచున్నారు.

స్థానిక వార్తలు

పాయగా జాగీర్ల సమస్థానములలో నాజిం కోత్వాలు గారి హక్కులు

పాయగా జాగీరు సమస్థానములలో కమను హక్కులు కలుగవలెను నాజిం కోత్వాలుగారి కొరకు దానిపై ఒకకమేటి జరుగుటకు ఆజ్ఞ అయినది. ఈకమేటీలో హక్కుల విషయమై చర్చజరుగగలదు. ఆసమయమున కమేటీలో ఈ క్రిందివారలు ఉండగలరు.

(౧) జవులుఖదరుజంగు బహాదురు (౨) శ్రీయుత అర్మ స్ట్రాంగు, (౩) పాయిగా యిలాకాల నుండి నకరు. (౪) సంస్థానమునుండి ఒకరు, (౫) జాగీరునుండి ఒకరు ఈవిధముగా కమేటీ జరుగగలదు.

ఇదివరలో మెడికలు కళాశాల విద్యార్థుల ఒక తరగతి డాక్టరు హాడుగారివెంట బెంగుళూరు, మైసూరు, మదరాసు మొదలగు పట్టణములకు వెళ్లియుండి వీరు నగరం చేరినారు.

౮ తేది బహాదుర్ సాయంత్రం ౫ గంటలకు వాలా షాన్ హుజరతు ఆగాఖాను బహాద్దరుగారు బొంబాయికి దయచేసినారు.

మౌలానా ఖురుబద్దీన్ అబ్దుల్వాలీ లక్నోనుండి ౭ తేది బహాదుర్ ఉదయం నగరం దయచేసిరి.

ఉద్యోగ విషయములు

మౌల్వీ సభాజయుద్దీన్ ఖాన్ సా॥ (మున్సరం తాలుక్దారు గుల్బర్గా) గారు బహాదుర్ చివరవరకు సెలవు తీసికొనినందున గిరివియుతు మౌల్వీ సగ్గానుద్దీన్ ఖాన్ సా॥ (తహశ్శీలుదారు) గారిని మున్సరిముగా నియమింపబడెను.

నవాబు నిజాముదౌలా జంగు బహాద్దరు (అవ్వలు తాలుక్దారు పర్భని) గారు అజూరు ప్రారంభము నుండి చివరకు సెలవు తీసికొనినందున వీరికిబదులు మౌల్వీ సయ్యదు నూరుల్ హసన్ సా॥ (రజ్యా) మున్సరం తాలుక్దారు బీదుగారు వారలకు మాసముల సెలవు తీసుకొనినందున ఈ దినమ ప్రకారం ఏర్పాట్లు జరుపబడెను.

మౌహారు నెల ౧౩౪౨ ఫ. ప్రారంభము నుండి ౨ నెలలు ఆజూరు ౧౩౪౨ ఫ. వరకు వలీహాసన్ సా॥ తహశ్శీలుదారుగారు నూ... ౨వ ఆజూరు మొదలుకొని ౫ ఖతాదరకు మౌల్వీ సజ్జాదుల్లా ఖాన్ సా॥ తహశ్శీలుదారుగారున్నా పని చేసిరి.

మౌల్వీ మహమ్మదు సంపాద్దీన్ సా॥ (న్యాయాధిపత్య సా॥ నలుమునగాగా) అనుమానములు సెలవు తీసుకొనినందున వీరికిబదులు నాగ్గను లక్ష్మణరావు (బ్యారిష్టరెటలా) గారు ౧౧ ఖమాదుల్ నెల ౧౩౪౨ ఫ. మొదలు ౧౩౪౨ ఫ. వరకు తీగలను మొదలుపెట్టెను పని చేయుచున్నారు.

ఈదిగువ న్యాయాధిపతులను మార్పుచేసిరి.

విజామాబాదు న్యాయస్థానమున మౌల్వీ ఆసదుల్లా సా॥ (న్యాయాధిపతి ఇబ్రహీంపట్నం) గారు, ఇబ్రహీంపట్నం న్యాయస్థానమున మౌల్వీ మున్నావరలీ సా॥ న్యాయాధిపతి గుల్బర్గా గారు, గుల్బర్గా న్యాయస్థానమున మౌల్వీ షరీఫుద్దీన్ సా॥ (న్యాయాధిపతి జనగాం) గారు, జనగాం న్యాయస్థానమున మౌల్వీ సయ్యదు మహమ్మదు మహమూదు సా॥ (న్యాయాధిపతి) బెలంపల్లి గారు, బెలంపల్లి న్యాయస్థానమున మౌల్వీ మహమ్మదు మహమూదు నిదధు.

ప్రొఫెసర్ యల్. యస్. రావుగారి హఠయోగము

ప్రొఫెసర్ యల్. యస్. రావు ఆఫ్ మైసూరు గారు ఇటీవల ఉ కంటోన్మెంటు తెలుగు గ్రామములో గొప్పగొప్ప కార్యములు చూపించెను

[illegible] గొప్ప [illegible] భుజములు [illegible] గొప్ప నలు

సౌమ్ములకై ఘోరహత్య

వారం వెలుగోలీసులు ఘోరమైన హత్య నొకదానిని గూర్చి దానికి కారణభూతులైనవారిని పరిశోధన చేయుచున్నట్లు తెలియుచున్నది. ఘనపుర గ్రామములో నొకబావిలో స్త్రీ శవమొకటి తేలియాడుచున్నదని విని పోలీసులు వచ్చిచూచి విచారింపగా వారికి ఆహత్య ఎవరిచేతనో కావలెనని చేయబడినదని నిశ్చయముతోను అందువలన ఆరంభమున పోలీసు లిరువురిని అరెస్టుచేసినారు ఆ స్త్రీయొక్క సొమ్ములను హత్యకుముందే దొంగిలించబడినట్లు తెలియుచున్నది

— వి. లేఖకుడు

నూతనసంవత్సర బిరుదుడు

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వముయొక్క పి. డబ్లు. డి శాఖలలో డెప్యూటీ చీఫ్ ఇంజనీర్ అగు సి. సి. పాల్ గారికి ఓ. బి. ఇ. బిరుదమువచ్చినది. సికిందరాబాదు వెస్లీయను మిషనుకు సంబంధించిన రెవరెండు ఎఫ్. సి. గారెట్ గారికి కె యి. జరి హెండ్ (బంగారుపతకము) వచ్చినది.

హైద్రాబాదులో స్త్రీ శిశుక్షేమ కేంద్రము (వుమన్ అండు బేబీవెల్ ఫేర్ సెంటర్) యొక్క అధ్యక్షీణియగు మిసిలేన్ నకకిని, సికందరాబాదులో మిశపాన ప్రబోధినియగు మిస్. వి. లిక్ఫర్ష్మమ్మ మేను కె ఇ జరి. హిండ్ (వెండిపతకము) వచ్చినది. సికిందరాబాదు ప్లీడరగు వి. కృష్ణయ్య గారికి రావు బహాదూర్ బిరుదము వచ్చినది. ఔరంగాబాదు కంటోన్మెంటులో కంట్రాక్టరగు మోహంత్ జి షరాఫ్ గారికి ఖాన్ సాహెబు బిరుదునొసగిరి.

రాకపోకలు

నవాబు సర్ మైహదీ పవాజుజంగు బహాదరు సదరుల్మహాం (ఫైనాన్సు) గారు కలకత్తా వెళ్లియుండిరి పిదప జనవరి ౨వ తేది కలకత్తానుండి పగలు బయలుదేరి జనవరి ౩ వ తేదీ నాగపూరునకు దయచేయగలరు నాగపూరు నుండి అదే రోజు ౩ ౩౦ గంటలకు బయలుదేరి జనవరి ౪ తేదీ నగరం దయచేయగలరు

బొల్లారములో నూతనసవత్సర ఉత్సవము

౨ వ జనవరి ఉదయం బొల్లారములో గిరాపికట మైదానమున నూతనసంవత్సరమువలన సైన్యము పెరేడుగు ఖవాయిదు చేయుటకు ఏర్పాటు జరిగియుండెను. ఎల్లప్పుడు సికింద్రాబాదులోనే జరుగుచుండెడిది కాని ఈసంవత్సరము బొల్లారములో జరుగుటవలన అంత ఎక్కువగా ప్రజల సమూహము కలుగలేదు. ౭-౩౦ గంటలవరకు మొత్తము సైన్యము మైదానమున కూడెను. ఇంతలో సైన్యాధిపతిగారు దయచేసి సైన్యము తనిఖీచేసిరి. తర్వాత వాద్యములు, పిరంగులు మోగెను. బ్యాండువాద్యములచే ఖవాయిదు మొదలు పెట్టి తర్వాత కొలిబండ్లు వెళ్లినతర్వాత నాల్గు విమానములు వచ్చి సలాముచేసి వెళ్లిపోయెను. తర్వాత ముగింపబడెను

హుసేని ఆలంలోవుండు జమాలుద్దీను గారు గోడులాజాలో చేతమగ్గపు పరిశ్రమకై రూ ౫౦౦ విరాళము నిచ్చినారు. అటులే చేతు నెల్పుట కిష్టములేని మరియొకవ్యక్తి అంతే విరాళము నిచ్చినారు. కొన్నిరోజులలో రూ ౫౦,౦౦౦ లు వసూలగునని వూహింపబడుచున్నది.



భోపాలులో క్రొత్త సంస్కరణములు

భోపాలు నవాబుగారి న్యాయ రాజ్యాంగ విషయము నకు మహానారింగు సర్ సి. పి. రామస్వామి అయ్యరు గారు భోపాలు సంస్థానములో క్రొత్త రాజ్యాంగ ... యములను అమలుపరచుటకు సహాయము చేయుటకు పోవుచున్నారు

కాశీ విశ్వ విద్యాలయమునకు సంస్థానప్రభువుల విరాళము

రాంపూరు నవాబును తెహ్రీ గార్వాలు మహారాజా గారును కలిసి కాశీ విశ్వవిద్యాలయమునకు రూ ౧,౦౦,౦౦౦ ల శాశ్వత విరాళమును ఇచ్చి పలవత్సరమును రూ ౬,౦౦౦ ల చందానిచ్చుటకు అంగీకరించిరి ఈ మొత్తములు రసాయన శాస్త్ర పరిశోధన శాఖను పార్మసూటికల్ రసాయనశాస్త్ర పరిశోధనశాఖకు ఏర్పరుచుటకై వినియోగింపబడును ఆ రెండు శాఖలు క్రమముగా నవాబుగారిపేరటను మహారాజాగారి పేరటను పిలువబడును

బరోడా దర్బారుకు బెదరింపు

బరోడా సంస్థానములో కార్మిక సంఘములను స్థాపించకుండుటకును క్రొత్తచట్టములను శాసనమును అనుసరించుటకును బరోడా దర్బారువారు అంగీకరించునంతవరకు కార్మికనాయకుడగు ఎవరో ... ఉపవాసము చేయుటకు నిశ్చయించుకొని బరోడా హైకోర్టు భవనముపద్ద ఒకతోటలో పిరుమా ... ఒక బల్లపై నివసించుచు కాలము గడుపుచున్నాడు

అల్వారు మహారాజుగారి ఆగమనము

గత మేమాసమున రెండు వత్సరములవరకు సంస్థానము విడిచియుండుట కొరకు ... అల్వారు మహారాజు గారు ఇప్పటి ఏర్పాటుల ప్రకారం జాగరీ ... బంధాలలో నోడిపోగా నియు ... కాశీలో తన్ను కలుసుకొనవలసినదిగా మహారాజుగారి కాయనకేబిల్ వార్తనంపెరట

నోటీసు

బాపురావు హైకోర్టువకీలు గాలిగూడ హైదరాబాదు సర్కారుగారి ... గండి

నాక్లయింటుకు నిజాంబాదు జిల్లా కామారెడ్డితాలూకా దోమకొండ సంస్థానం రాజా సదాశివరావు మహాధీరవంతుగారి కొమారుడు రాజా వెంకటేశ్వరరావుగారి వలన యిన్స్ట్రక్షన్సు పొంది తెలియజేయడ మేమనగా——

తన తండ్రికట్టించిన గృహములలో కి దోమకొండలో కోటబయట ఒక బంగ్లా వెంకటిండ్ల కంపౌండుతోసహా కట్టించివుండెను ఆ బంగ్లాలో ... లక్ష్మణదాసు అనువారలను కొంగా ... ప్రింపబడిరి

ఇప్పుడు ... వారలు సదరుబంగ్లాను దుకద్దేశముతో యితరులకు కేమదని తెలుపుచూ ... క్రయమునకు ... అయకము ... చూపుచున్న ... అయితే వారలకు ... ఇనికి హక్కుదారుడు నాక్లయింటు మాత్రమే ... యీనోటీసుకు విరుద్ధముగా ఎవరైనను ... నగాని, ... ముపలనైనగాని మరియేవిధముగానైనగాని పైవారలతో వ్యవహరించిన యెడల నష్టపడుదురు అట్టి వ్యవహారము చెల్లకపోవును

ఉస్మానియా విశ్వవిద్యాలయము ప్రశంస

రవీంద్రనాథఠాగోరుగారికి దక్షిణాది సంచారము ముగించుకొని ... కొన్ని ... వచ్చిన సమయంలో ... ఉస్మానియా విశ్వవిద్యాలయము ప్రశంసకూడా చేసిరి

ఠాకూరుగారు హైదరాబాదున ఉస్మానియా విశ్వవిద్యాలయమును చూచి మెచ్చుకొని దేశభాషయగు ఉర్దులో విద్యగఱపు యోగ్యత భవన నిర్మాణము ... విశిష్టతగలిగి ఉస్మానియా విద్యాలయము ఆదర్శప్రాయముగా ఉన్నదనిరి కాశీ హిందూ విశ్వవిద్యాలయ భవనములుకూడ తనచిత్తమునంత ఆకర్షింపలేదని వారు చెప్పిరి

సుభాసగారిస్వాతంత్ర్యప్రచారము

హిందు దేశపు యువకుల ఉద్యమము మునుగూర్చియు దాని ఆశయ ... లనుగూర్చియు సుభాస్ చంద్రబోసుగారు విపులముగా తెలియజేసిరని మార్నింగు పోస్టు పత్రిక వ్రాయుచున్నది

సంపూర్ణస్వాతంత్ర్యమే యువకుల ఉద్యమపుముఖ్యాంశమనియు, బ్రిటిషు సామ్రాజ్యపురాజకీయములతో యువకుల ఉద్యమమున కెట్టిసంబంధము లేదనియు సుభాసచంద్రబోసుగారు "గమో ... తెన్ని ... లియా ... వరికి తెలియపరచినదని ... వ్రాయుచున్నది. యువకులుపరిశ్రమ ... ద్యమములు ... యువకు ... వీరాడు ... యువ ... యు అట్టివి ... గాంధిగారి ... కలిపి ... సుభాస్ చంద్రబోసు గారుసుచించిరి ... విద్యాలయ ... బోసుగారు ... యుచున్నారు

లోపము


గతసంచిక [సంపుటము ౧, సంచిక ౬౬ లో సంపాదకీయమందు శివ పేరాలో ఈసంస్థానాధిపతి మొన్న నేశాసనసభ ... నేర్పాటుచేసినారు అనువాక్యములో రెండు కుండలీకరణసంజ్ఞలు కలవు అందు 'మంత్రిప్రజాప్రతినిధులుగను' అనుదానికిపూర్వముండుకుండలిలో ౩౦ అనుఅంక ఉండవలెను అట్లే ప్రభుత్వప్రతినిధులుగను అనుదానికిపూర్వము కుండలిలో ౧౫ అను అంక యుండవలెను.

గో సం

నెప్ట్యూన్ అషూరెన్సు క్రమేణ వృద్ధి

హిందుస్థానములో భీమాకంపెనీలలో క్రొత్తగా మొదట నేవృద్ధి జెందినది

ఏమి? ఇదిమంచి తరుణముకాదా?



నెప్ట్యూన్ అషూరెన్సు ఏజంటు చాలాస్వంత్రులు

వృద్ధినుండియే మనస్సునకు ఉత్సాహము

పెట్టుబడిదార్లనుండి పొందినది	...	౨౦ లక్షలుపైగా
పెట్టుబడివారలకు చెల్లింపు	..	౧౭ లక్షలుపైగా
సంవత్సర ప్రేమియం	.	౧ లక్షపైగా
భీమాఫండు	...	౧౨౦౦౦ పైగా
వ్యయము సగటున	..	౧౦౦కి౧౧రూపాయలు

మీకు డబ్బుమిగిలించు గడియారము వలయునేని డబ్బు చెల్లించనవసరము లేకుండనే మాభీమానెప్ట్యూన్ భీమాకమిటీతో డేలీప్రేమియం పాలసీపొంది మీపాలసీని ఉచితముగా యిప్పించబడు గడియారముచే వృద్ధివరచుడు.

ఇదియేమిటో తెల్సునా?

ఈ గడియారముతమకు సమయము చూపించునది, మరియు మీకు డబ్బునుమిగుల్చు విధమునుకూడా తెల్పును. పిల్లలకు చాలాఉత్తమమైన,లాభమైన ఉద్యోగము, బాలుర ఆటవస్తువులపై వ్యయపర్చు డబ్బును మాచేఉచితముగా దొరకు గడియారముతో ప్రతిరోజు అణావంతున వేసిన అదే మాభీమా. యీగడియారము అణావేయనిది సమయమును చెల్లడించదు. మీరు ప్రతి అణావంతున గడియారము కొరకై వ్యయపరచుదురేని ౨౦ సంవత్సరవయసుగలవారికి దాదాపు ౧౦౦౦ రూపాయలపాలసీ పొందుదురు. సంవత్సరం పొలుపు అయిన ౨౫౦౦ రూపాయల పాలసీపొందుదురు.

కావలెను

పలుకుబడిగల నమ్మతగిన ఏజంట్లు మ ఘ వ నిజాంరాష్ట్రి అన్నిజిల్లాలలో

బి. హెచ్. కేల్కార్

చీఫ్ ఏజంటు, మ ఘ వ నిజాంరాష్ట్రము

౨౦ సుల్తానబజారు హైదరాబాదు దక్కను.

శ్రీయుత జి. ఎస్ మరాఠేగారి భావము

కంపెనీయొక్క సంవత్సర కార్యక్రమము గురించి

అయ్యలారా

లాయఫ్ డిపార్టుమెంటుయొక్క లెక్కనుండి మీరుసంవత్సరములో ౧౭ లక్షలకంటె ఎక్కువ సంపాదించినవారగుదురు మాయొక్క ప్రతిపాలసీపై సగటున ౬౦౦ ఆరువందలకంటె తక్కువవచ్చును మరియు వ్యయము ఎక్కువఅగును, కాని వ్యయము సగటున నూటికి నూరుకంటె తక్కువగనే ఉన్నది మరియు నూతనవ్యయములు మరియు ఇప్పటివృద్ధిననుసరించి ఇంకాతక్కువ వ్యయమేకాగలదు ఇదేవిధముగ మా భీమా ౧౨ వేలమూడువందల వరకు పాలసీని చూపించగలంతటి వారగుదురు

నిజమైన

సంతకము జి. ఎస్ మరాఠే

పూనా ౨౩ అక్టోబరు సన ౧౯౩౩


ఈకంపెనీ గవర్నమెంటు హిందుస్థానమునుండి భీమాకంపెనీయొక్కవిధుల ప్రకారమే రిజిష్టరుచేయబడినది మరియు భీమాదారుల నమ్మకముకొరకై జామీనుగా కొంతరొక్కము ఈకంపెనీ గవర్నమెంటులో నిల్వవుంచబడినది

మీకు

ఉచితముగా గడియారము వలయునేని సరిగాపనియిచ్చు నటువంటి, డబ్బుమిగిలించునట్టి మాకంపెనీవాచ్ ను తీసుకొనుటకై స్థిరపడుడు మరియు తొందరకంటె మొదటనే గడియారమును పొందుడు. ఏలన మనజీవితము స్థిరముకాదు భీమాచేయుటకు ప్రయత్నించి తమవంతానము బాధనొందక సుఖముగాజీవించువిధమును స్వీకరించుడు.

నెప్ట్యూన్ అషూరెన్సు కంపెని లిమిటెడు

17, ఎల్ఫిన్‌స్టోన్, సర్కిల్, పోర్టు బొంబాయి



తాబేలుక్రింద ఎలుకలును పెరుగుట

౧౯౩౩ సెప్టంబరులో లండను ప్రదర్శనశాలలో ౧౨౦ ఏండ్ల వయస్సుగల తాబేలొకటి నిద్రపోవుచుండెను దాని క్రింద రెండు ఎలుకలు తమ పిల్లలను పెంచి పెద్దజేసికొనెను తాబేలు బరువు తగ్గియున్నది

౧౯౩౩లో ఫ్రాన్సు తిన్న బనానాలు

గత సంవత్సరములో ఫ్రాన్సు దేశము ౨౩౦౦౦౦ టన్నుల—అనగా సుమారు ౧౦౦౦౦౦౦౦ పౌనుల విలువగల బనానాలను ఉపయోగించెను ఫ్రెంచి కాలనీలనుండి బనానాలను సరియైన శీతోష్ణస్థితిలో తెప్పించుటకు ప్రత్యేకముగా ఓడలు కట్టబడుచున్నవి

క్షౌరపుఖర్చు ఎక్కువగుటచే 'దీర్ఘరోమ' సంఘము

సౌత్ ఫ్రాన్సిస్కో నగరములో క్షౌరపుఖర్చు ఎక్కువగుటచే నొక సంఘము స్థాపింపబడెను. ఆ సంఘములో చేరినవారు 'దీర్ఘరోమ' సంఘముగాగూడి వెండ్రుకలను పెంచుకొని మంగలివారితో నెక్కువ చేయకుండ జూచుకొనదలచుచున్నారు

దవాఖానాలో కాన్పు

కెమ్రు న్యూయార్కు దవాఖానాయొక్క హాలులో నున్న స్త్రీకి కాన్పు జరుగగా మంత్రసాని సహాయముతో డాక్టరుల ఇద్దరు దాదులను బడిని తెప్పించి బిడ్డ, తల్లులను సెయింట్ ఖానాలో మా ఆసుపత్రికి తోలింపబడిరి

మగవాండ్లు వంటయింట్లో దాగుట, ఇల్లాలు కత్తి దూయుట

చిట్టగాంగులో ధనవంతుడగు నొక జమీందారునియింట్లో ౪౦ మంది బందిపోటు దొంగలు ప్రవేశించినప్పుడు ఇంటిలోని మగవాళ్ళందరు భయపడి వంటయింటిలో దాగిరి. అప్పుడు ఇల్లాలు ఒక కత్తినిదీసి బందిపోటు దొంగలను ఎదిరించి వారిలో ౪ గురిని గాయపరచెను. అయినను దొంగలు స్త్రీల సొమ్ములను దోచుకొని పోయిరి

కొండ జరుగుచుండుట

ఇటలీలో ఒక పీస సైన్యాధిపతిగారు పుట్టినచోట ౧౭ చెరువుల పట్టణములోనికి మౌంట్ అనునొక పర్వతము జరుగుచున్నందువలన అపట్టణ మందలి జనులు భయపడి తమయిండ్లను విడిచిపెట్టి పోవుచున్నారు కొండ ఇప్పటికి ౨౦౦ గజములు జరిగినది,

భర్తయున్న స్త్రీని వితంతువని మోసగించుట

ఢిల్లీ మెజిస్ట్రేటగు సర్దార్ అబ్దుల్ సమద్ ఖానుగారు మైనాఅను స్త్రీని అను కిశోరి సురాజ్ నారాయణ అను పురుషులకు ఒకసంవత్సర కఠినశిక్షను విధించిరి పన్నాలాల్ అను సింధుదేశీయుడు పనిపై పోవుచుండగా మైన ఢిల్లీలో సురాజ్ నారాయణ కనబడెను ఆతడు పన్నాలాలుతో తన బంధువులలో వితంతువొకతె గలదనియు ఇష్టపడుచో ఆమెను ఇచ్చెదననియు పన్నాలాలుతో చెప్పెను. పన్నాలాలు అంగీకరింపగా అతనివద్దనుండి సురాజ్ నారాయణ పెండ్లి ఖర్చుల కని ౫౦/ లను తీసుకొనెను. అర్వాత మైనాఅను స్త్రీనిచ్చి పెండ్లిచేసెను పన్నాలాలు మైనను తనఇంటికి తీసుకొనిపోవుచుండగా కిశోరి రైల్వేస్టేషను వద్దకువచ్చి నా భార్యను ఎక్కడికి తీసుకొనిపోవుట అని చెప్పెను. తనభార్యను తీసుకొనిపోయెను అంతట పన్నాలాలు పోలీసులకు తెలుపగా పై చెప్పిన శిక్షలు విధింపబడెను

మరణదండన విధించిన పెండ్లికొడుకు శృంగారము

... అను పోలీసు ఇన్స్పెక్టరు ఆ యువతియొక్క వివాహమునకు కలుగ సమ్మతించెను. పెండ్లిదినమున శృంగారములో దిగుటచే ఆమెకు కోపము వచ్చెను తరువాత ౧౯౩౩ సెప్టెంబరు ౨౨ వ తేది పెండ్లికుమార్తెను చంపి దాని శవమును నాయం దుచోట యొకగదిలో గోనెసంచిలో కట్టి ఉంచెను ... పెట్టెను

అనుమతిలేని దిక్షౌరము చేయకూడదు

బ్రిటిషు కొలంబియాలో ఒక పరీక్షకు మంగలి పరీక్ష జేసి వారికి లైసెన్సు లిచ్చుదురు. మద్దిజార్జి బుల్లక్ అను యొకనికి లైసెన్సు నిరాకరింపబడగా ఆతడు సుప్రీముకోర్టుకు అప్పీలు చేసికొనెను అంతట న్యాయమూర్తి ఫుగ్గాలుగారు మంగలిని తనకోసము ఒకసేవకుని వెంట్రుకలను కత్తిరింప వినియోగించెను అప్పుడు పరీక్షజేసి పరీక్షకుడు లైసెన్సు ఇచ్చుట యేగాక దావాఖర్చుకూడా ఇవ్వవలసినదిగా ఆజ్ఞ గావింపబడెను

గాంధిమహాత్ముని సంచారము

గాంధీమహాత్ముడు డిసంబరు ౨౨ వ తేది మదరాసునుండి బయలుదేరి గుంటూరు తరువాత శనివారము నాడు చేరిరి ట్రైనులో స్టేషనులన్నింటివద్దను జనులు చాలా పెందలకడనే గుంపులుగూడి గాంధిమహాత్ముని బండి పోవుచుండగా ఉత్సాహముతో జయజయధ్వనులను చేసిరి. గాంధిగారు గుంటూరు స్టేషనులో దిగగానే అస్పృశ్యతా నివారణోద్యమమునకు పనిచేయుచున్న కార్యకర్తలును పలువురు మహాత్మునికి స్వాగతమిచ్చిరి అంతట మహాత్ముడు మాజి వెంకట సుబ్బయ్యగారింటిదిగి ప్రాతర్భోజనముచేసి కొంచెము విశ్రాంతిగైకొని హరిజన వసతిగృహమును, గురునాగేశ్వర దేవాలయమును దర్శించి జబ్బుగానున్న కొండా వెంకటప్పయ్యగారి భార్యను చూచివచ్చుటకై పోయిరి

ఆనాడుజరిగిన మహాసభలో మహాత్మునికి ద్రవ్యమును సొమ్ములను అర్పింపబడెను మహాత్ముడు ఉపన్యసింపుచు ఇదివరకు ఆంధ్రదేశమునందు హరిజనోద్యమమునకు చాలవరకు సహాయము లభించినను ఈసారి రూ ౧౦౦౦౦ లంతకు తక్కువ విరాళమును ఇచ్చియుండుటవలన హరిజనసేవ విషయమున న్యాయవాదులకు అంతటి శ్రద్ధ యుండదని గలదనియు హరిజనులకు సంపూర్ణమైన న్యాయము చేయకున్నచో హిందూమతము నశింపగలదనియు చెప్పిరి

తరువాత మహాత్ముడు నిడుబ్రోలు, పొన్నూరు తాళ్ళపాలెము పోయిరి ఆయా గ్రామములలో ధనమును స్వీకరించెను అక్కడ సభలుకూడ జరుపబడెను మహాత్ముడు తాళ్ళపాలెములోని హరిజనాశ్రమమును సందర్శించెను

గాంధిగారును, వారిఅనుచరులును మధ్యాహ్న భోజనముచేసి కొల్లూరువద్ద ఆశ్రమములో విశ్రాంతి గైకొనిరి అచట మహాత్ముడు ఆశ్రమ ప్రారంభోత్సవమును, ప్రాంగణమును ప్రవేశించినపుడు మూడు చెట్లను నాటుటయు జరిపిరి అప్పుడు అనేకులు చూడవచ్చియుండిరి సాయంకాలము భట్టిప్రోలు, రేపల్లె, తెనాలిగ్రామములలో గొప్పబహిరంగ సభలయందు ఉపన్యసించిరి రాత్రి తెనాలిలో విశ్రమించిరి ఈదినమున రూ ౬౦౧౯ లు లభించెను

మరునాడు గాంధిగారు తెనాలిలో బండెక్కి ఆదివారము ఉదయము ౧౦ గంటలకు సామర్లకోటలో దిగిరి రైలుమార్గము పొడుగునను స్టేషనులన్నిటిలో తమను దర్శించుటకు వచ్చినవారినుండి మహాత్ముడు విరాళములను వసూలుచేయుచు కాకినాడకు పోవునపుడు మార్గమధ్యమున మహాత్మునికి పెద్దాపురములో వినతిపత్రములును విరాళములును సమర్పింపబడెను బహిరంగసభలో ఉపన్యసింపుచు స్థానిక కార్యకర్తలు హరిజనోద్ధారణకు శాశ్వతముగా నుండునట్లు ఏర్పాటుచేసినందుకు మహాత్ముడు మెచ్చుకొనెను

మహాత్ముడు సాయంకాలమున స్త్రీలసభలో ఉపన్యసించి వినతిపత్రముల విరాళములను స్వీకరించెను పగటి భోజనానంతరము సభకు వచ్చెను మహాత్ముడు రాజమహేంద్రవరమునకు పోవునపుడు ప్రతి స్టేషనువద్దను విశేషసంఖ్యలో జనులు గుంపులుగా బారులుదీరి మహాత్ముని దర్శించిరి రామచంద్రాపురమువద్ద వారికి వినతిపత్రములును విరాళములును సమర్పింపబడెను ఆరాత్రి సాయంకాలభోజనము చేసిమరల ప్రయాణమై రాత్రి ౭ గంటలకు రాజమహేంద్రవరము చేరిరి అక్కడ బహిరంగసభలో ఉపన్యసించిరి హరిజన బాలురకును దర్శనమిచ్చిరి కొందరు హరిజన బాలురు హరిజన సేవక సంఘములో తమకు స్థానమిప్పింప వలయునని యడిగిరి. మహాత్ముడందుకు సమాధానమిచ్చుచు హిందువులు హరిజనులకు బాకీపడియున్న వారనియు, కావున హిందువులే హరిజనులను ఉద్ధరించుటకు సంఘమును స్థాపించిరనియు, హరిజనులు ఆ సంఘములో సభ్యులుగా చేరనక్కరలేదనియు చెప్పెను. రాత్రి మహాత్ముడు దుమ్ముగూడెము పోవుచుండెను ఆటంకములేక గోదావరి జిల్లాలో అలాంటి పడవను తెలుగున ఉంచి సీతానగరము ఆశ్రమమునకు బయలుదేరెను. ఆశ్రమసేవకులు సాగనంపిరి.

* * * * *

మరునాడు మహాత్ముడు ఆశ్రమమునుండి సీతానగరమునకు గా వెళ్ళెను. సీతానగరము ఆశ్రమములో డిసెంబరు ౨౫ వ తేది యుదయమున ... గారి హరిజన సేవాశ్రమమును తెరచెను. గ్రామస్థులు వారికి విరాళముల నర్పించిరి మధ్యాహ్నము వారు ఆంధ్రదేశ ఖాదీ ప్రచారకులతో సంభాషించి వారి కష్టములను విచారించిరి సాయంకాలము మరల బయలుదేరి ఆత్రేయపురము గ్రామమును జేరిరి మార్గమధ్యమున మహాత్మునికి విరాళములును, వినతిపత్రములును సమర్పింపబడెను మరునాడుదయము వారొక బహిరంగసభలో నుపన్యసించి వినతిపత్రములను విరాళముల నుగైకొనిరి పాలకొల్లులో హరిజనులకై కట్టింపబడిన్న జలాశ్రయమునకు శంకుస్థాపన జేసెరి మరియు భీమవరములో ఏర్పాటుచేయబడిన బహిరంగ సభలో నుపన్యసించిరి

సాయంకాలము ౫ గంటలకు మహాత్ముడు ఏలూరు చేరెను అచట సిద్ధముగా నొక మహోద్యానవనములో ౩౦౦౦౦ మంది జనులు కూడియుండిరి మహాత్ముని ఉపన్యాసము విన బడుటకై లౌడ్ స్పీకరు ఏర్పాటు చేయబడియుండెను మహాత్ముడు వచ్చినప్పుడు వారికి మునిసిపాలిటీవారును, జిల్లాబోర్డువారును, లోకల్ బోర్డువారును వినతిపత్రములను అర్పించిరి. ద్రవ్యములను సమర్పించుచుండగా గాంధిగారు లాలా లజపతిరాయి చిత్రమును బహిర్గత మొనర్చిరి ఆసందర్భమున మహాత్ముడు అస్పృశ్యతా నివారణమునకై పడిన కష్టములను చెప్పి స్త్రీలు తమ ఆభరణములను, దక్షిణలు తమ "కాసులు" (పైసలు)ను హరిజనులు తమ దురభ్యాసములను మానుటకు ఇష్టపడుటవలన అస్పృశ్యత నశించుచున్నదని గుర్తుఅని చెప్పిరి

మహాత్ముడు సాయంభోజనమును జాతీయ పాఠశాలలో ముగించి అచటనే రాత్రివిశ్రాంతి చేసెను. మరునాడు హరిజన నివాసములను దర్శించెను.

గురువారం ఉదయము గాంధిగారు కలకత్తా మెయిలులో ౯½ గంటలకు విశాఖపట్టణము చేరిరి వారికి ఘనముగు స్వాగత మొసగబడెను కొంతసేపటి తరువాత హరిజన నివాసములను చూచి హరిజనదేవాలయమునొకదానిని తెరచి టౌనుహాలులో స్త్రీల సభలోను సముద్రతీరమునను ఉపన్యసించిరి విరాళములు అర్పింపబడెను డిసెంబరు ౨౭ వ తేది రూ ౫౦౨౫ లును ౨౭ వ తేది రూ ౧౨౦౯ లును వసూలయ్యెను

సాయంకాలము గాంధిగారు విజయనగరమునకు పోవుచు మధ్యలో చిమ్మిపల్లి మువద్ద విరాళములను వినతిపత్రములను స్వీకరించిరి రాత్రి రాజాసాహెబుగారి ఆతిథ్యము పొందిరి మరునాడుదయము హరిజన నివాసములను దర్శించిరి ౩౦౦౦౦ మందిగల బహిరంగసభలో ఉపన్యసించిరి అచట విరాళములును వినతిపత్రములును సమర్పింపబడెను మొత్తము ౨౮ వ తేదీ వరకును రూ ౨౫౭౦౦ లు వసూలయ్యెను

దీ సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు.

మూలధనము	రూ ౩,౩౮,౦౧,౫౦౦
వసూలయిన మూలధనము	౧,౬౮,౦౦,౭౫౦
రిజర్వు.	౭౫,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థము మేము నెలకు రూ ౧-౦-౦ రూ ౨-౦-౦ అంతకెగ్గు మొత్తపు ప్రీమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు గలవగల పాలిసీలను క్రమముగా యివ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా ఖాతాదార్లయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుండి డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు **దీ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుడు.

రెసిడెన్సిరోడ్డు, హైదరాబాదు (దక్కన్)   జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు (దక్కన్)

"ఈనాటిసబ్బులలో ప్రధానమైనది

దిల్బహారుసబ్బు (రిజిష్టర్డు)

ఉత్కృష్టమైన గుణము, అఖండమైన పరిశుద్ధి, యిందులో చేర్పబడిన శ్రేష్ఠములైన సదినుసులు, ఈసబ్బురు అన్నిరకముల చర్మములకును ఎంతో అనుకూలపరచుచున్నవి పట్టువలె మృదువైన ఘుమాళించు దీనినురుగు నీకు క్రొత్త యుత్సాహము నిచ్చుటయే గాక నీచర్మమునకు మృదుత్వము నిచ్చి స్నానసుఖమును ఎక్కువ చేయును దీని పరిమళము అతిమనోహరమైనది

వి పి చార్జి ప్రత్యేకము.   వెల 3 బిల్లలుగల పెట్టె ౧కి రూ ౧-౦-౦

కామినియా మంచు
గొప్పచరాలంకారము

ఇది నిర్దోషమైన చర్మవస్తువు దీనితో మర్దనచేయుటవలనచర్మము అద్భుతమైన నునుపుగలిగి మచ్చలులేక అందముగా నుండును ఇది యౌవనప్రకాశమును గనుపింపజేయును నీచర్మముయొక్క అందమును ఎక్కువచేసికొనుటకు దీనిని ఉపయోగింపుడు.

వి పి ప్రత్యేకము   వెల బుడ్డి ౧కి ౧౨ అణాలు

సోలు ఏజెంట్లు.— **ఆంగ్లో యిండియన్ డ్రగ్ అండ్ కెమికల్ అండ్ కో,**
285 జుమ్మామస్జీదు, పోస్టుబాక్సు నెం 2082, బొంబాయి

ఎంపైరు ఆఫ్ ఇండియా లైఫుఅస్యూరెన్సుకంపెనీ లిమిటెడు

సం॥ ౧౮౯౭ లో స్థాపితము

౧౯౩౪ మార్చి తే ౧ దీకి ముందు క్లైములగు పాలసీలపైన వర్సదు ఇంటరిమ్ బోనసులు ఈ క్రిందివిధమున వృద్ధిచేయబడినవి

యావజ్జీవితపు భీమాలైనచో	యెండోమెంటు భీమాలైనచో
సంవత్సరమునకు	సంవత్సరమునకు
రూ ౧౦౦౦ లకు రూ ౧౫	రూ ౧౦౦౦ లకు రూ ౧౨ లు

హెడ్డాఫీసు
యెంపైరాఫ్ యిండియాలైఫ్
బిల్డింగు బొంబాయి

ఆలమ్ భారుచా
అండుకంపెనీ
మానేజర్లు

Head Office
EMPIRE OF INDIA LIFE
Building Bombay

ALLUM BHARUCHA & Co
Managers

Apply for prospectus to
ప్రాస్పెక్టసు మొదలగువివరములకు క్రింది చిరునామాకు వ్రాయుడు

వి యన్ పురోహిత్
బ్రాంచి సెక్రటరీ
V N PUROHIT
Branch Secretary
Residency, Hyderabad-Deccan

ఆతంకనిగ్రహ మాత్రలు

ఇప్పటి బలవర్ధకౌషధములలో కెల్ల శ్రేష్ఠము.

ఈమాత్రలు

అజీర్ణరోగములను పోగొట్టును
నరములకు శక్తి నిచ్చును
జ్ఞాపకశక్తిని మనకుడనము నిచ్చును
రక్తమును శుద్ధిజేసి వృద్ధిజేయును
బలమును వృద్ధిజేయును
ప్రాణమునకు నూతనోత్తేజము నిచ్చును
ఇంకను అనేక లాభములు గలవి

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఇతర వివరములకు మేము ఉచితముగా తపాలా ఖర్చులు మీకు తగులకుండ పంపగలచిన్న పుస్తకమును

కామశాస్త్రము

చదువుడు

ఆతంకనిగ్రహఫార్మసి,
26 బ్రాడ్వే మద్రాసు

విత్తనములు

వర్ష, చలికాలముల కొఱకు నమ్మకమైన విత్తనములు అమ్మబడును తొందరగా ఆర్డరులు పంపుడు తోటలువేయు విషయమున సలహా ఉచితముగా యివ్వబడును

ఎం ఆర్ సిద్ధరామయ్య
తోటవ్యవసాయ నిపుణుడు
(మాజీహార్టికల్చరల్ సర్వేఆఫీసర్ సర్కారుఆలీ)
దీ పాయినీర్ హార్టికల్చరల్ యినిస్టిట్యూట్
౧౫, రెసిడెన్సిరోడ్డు, హైదరాబాద్.

స్వదేశీ స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశీ కాగితములును, స్టార్ ఆఫ్ ఇండియా పెన్సళ్లును ప్రింటింగుఇంకులుమావద్దయెల్లప్పుడు సాకులో నుండును వ్యాపారస్థులకు మాపుస్తకములపై వారిపేర్లుఅచ్చొత్తించి యిచ్చెదము పాఠశాలలనుండి జిల్లాలనుండి వచ్చు ఆర్డర్లను జాగ్రత్తగా విచారించెదము. ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులోజరుపవలెను

దీ డెక్కన్ కమ్మర్షియల్ అండుకో
(మదరాసు పెన్సళ్లకు ఏజంట్లు)
గౌలిగూడ హైదరాబాదు

హోలీ కల్దారు మారకముజంత్రీ

హాలీలకు కల్దారులు కల్దారులకు హాలీలు మారకము ౧ అణానుండి ౨౦ రూపాయిల వరకు లెక్కలువేసి ప్రకటింపబడినది వ్యాపారస్థులకు చాల అవసరమైనది

వెల ౨ అణాలుమాత్రమే
గోలకొండ పత్రికాలయము హైదరాబాదు

REG No N 45

Reg No. M. 218

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.